# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

సోమవారం 18 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 18, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు PAGES : 8


## సేంద్రియ పద్ధతిలో ఆకుకూరలు సాగు

- కొత్త ఒరవడితో ఆదర్శంగా నిలుస్తున్న నీలిమ
- ఇక్కడ పండించే కూరగాయలకు భలే గిరాకీ
- అధికారుల సహకారం, భర్త ప్రోత్సాహంతో ముందుకు..
- తొర్రూరు విక్రయకేంద్రంలో జోరుగా విక్రయాలు
- రాష్ట్రస్థాయి ఉత్తమ రైతుగా గుర్తింపు



ఫత్తేపురంలోని పాలీహౌస్‌లో ఆకుకూరలు సాగు చేస్తున్న రైతు నీలిమ

# పాలీహౌస్.. లాభాలు భేష్



- మధ్య పేజీలో

పంటల సాగులో కొత్త విధానాన్ని అనుసరించి లాభాలు గడిస్తోంది తొర్రూరుకు చెందిన మంగళ పెల్లి నీలిమ. సర్కారు సాయం.. ఉద్యాన శాఖ అధికారుల ప్రోత్సాహంతో ఒక ఎకరంలో పాలీ హౌస్ ఏర్పాటుచేసింది. తొలుత క్యాప్సికం, కీరదోస సాగుచేసినా ఎక్కువ పెట్టుబడి, తక్కువ దిగుబడి, మార్కెటింగ్ సమస్య కారణంగా నష్టాల్ని చవిచూసింది. అయినా కుంగిపోకుండా స్థానికంగా గిట్టుబాటయ్యే కూరగాయలే పండించాలని నిర్ణయించుకొని భర్త కృష్ణమూర్తి సహకారంతో సేంద్రియ సాగువైపు అడుగులేసింది. పాలకూర, మెంతి, గంగవాయిలి, తోటకూర, బచ్చలి, చుక్క కూర వంటి ఆకుకూరలు పండిస్తూ లాభాలు పొందడమే కాకుండా పది మంది కూలీలకు ఉపాధి కల్పిస్తోంది. వ్యవసాయంలో ఆమె చేస్తున్న కృషికి గాను రాష్ట్రస్థాయి ఉత్తమ మహిళా రైతు పురస్కారంతో పాటు ఆర్గానిక్ సర్టిఫికేషన్ సైతం దక్కించుకొని రైతులకు ఆదర్శంగా నిలుస్తోంది.

- తొర్రూరు, డిసెంబర్ 17



బాధ్యతల స్వీకరణ సందర్భంగా సెక్రటేరియట్‌లోని తన చాంబర్‌లో పూజల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

## మంత్రి సురేఖ బాధ్యతల స్వీకరణ

- వన్యప్రాణి బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెంపు ఫైలుపై తొలి సంతకం
- ఇతర రాష్ట్రాల నుంచి ఏనుగులను తెచ్చుకునే ఫైలుపై కూడా..
- అటవీశాఖ కార్యకలాపాలపై సమీక్ష

8



## ముష్టి గింజలతో మస్తు ఉపాధి

- అటవీ ఉత్పత్తులతో అడవి బిడ్డలకు కల్పతరువు
- ఈ నెల నుంచే మొదలైన సేకరణ.. కొనుగోలుకు జీసీసీ కసరత్తు
- బ్రాంచి మేనేజర్లకు రూ. 63లక్షల అడ్వాన్సులు
- గ్రామ స్థాయిలో కొనుగోలుకు సేల్స్‌మెన్‌లు

సెంటర్ స్ప్రెడ్‌లో..

- భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తాం
- టెండర్లు పూర్తి చేసి రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తాం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- ఐటీడీఏ క్యాంపు ఆఫీస్‌లో జాతరపై అధికారులతో సమీక్ష

8

## మేడారం మహాజాతర
# సక్సెస్‌కు కృషి




మేడారం మహాజాతరపై సమీక్ష సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

మేడారం మహాజాతర విజయవంతానికి కృషి చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ములుగు జిల్లాలో తొలిసారి ఆదివారం పర్యటించారు. వనదేవతలు సమ్మక్క, సారలమ్మ మహాజాతరపై మేడారంలోని ఐటీడీఏ క్యాంపు ఆఫీస్‌లో మానుకోట ఎంపీ మాలోత్ కవిత, జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీవో అంకిత్, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఎస్పీ గౌష్‌ఆలంతో సమీక్షించారు. భక్తులకు సౌకర్యాలు కల్పించే పనులకు రూ. 75కోట్లు మంజూరు కాగా, రెండు రోజుల్లో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. అంతకు ముందు మంత్రి సీతక్క మేడారం వనదేవతలు సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారు. ఎత్తు బెల్లం సమర్పించి మొక్కులు చెల్లించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన కమాండ్ కంట్రోల్ భవనాన్ని ప్రారంభించారు.

- తాడ్వాయి, డిసెంబర్ 17

## కొడుకు చేతిలో తండ్రి హతం..

- అక్కాచెల్లెలికి భూమి ఇవ్వడంతో ఘాతుకం
- సిరిసన్నగూడెంలో ఘటన.. పోలీసుల అదుపులో నిందితుడు..!

2



తమిళనాడులోని దేవనపట్టి వద్ద నుజ్జునుజ్జయిన అయ్యప్పస్వాముల కారు

2

## అయ్యప్ప దర్శనానికి వెళ్తొస్తూ..

- తమిళ నాడు రాష్ట్రంలో రోడ్డుపై సైడ్‌వాల్‌ను ఢీకొన్న కారు
- ముగ్గురు అయ్యప్ప భక్తుల దుర్మరణం, ఇద్దరికి తీవ్రగాయాలు
- మంగపేట మండలం కమలాపురంలో విషాదం